పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలి


లాంగ్ మార్చ్‌లో ఏసీపీ సుబ్బరామిరెడ్డి

చాదర్‌ఘాట్: పండగన్నీ ప్రశాంతంగా జరుపుకోవాలని మలక్‌పేట ఏసీపీ సుబ్బరామిరెడ్డి తెలిపారు. సోమవారం చాదర్‌ఘాట్ పీఎస్ పరిధిలో నిర్వహించిన పోలీస లాంగ్ మార్చ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. వినాయక చవితి, మిలాద్‌–ఉన్‌–నబి పండుగలు సామరస్యంగా జరుపుకుంటూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడాలన్నారు. పుకార్లను నమ్మవద్దని అన్ని ప్రాంతాల్లో పోలీసుల నిఘా ఉంటుందన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చాదర్‌ఘాట్ సీఐ మురారి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

వసతుల కల్పనకు కృషిచేస్తా


కార్పొరేటర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఎల్‌బీనగర్: సీనియర్ సిటిజెన్స్ భవనాల్లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. సోమవారం సచివాలయనగర్ సీనియర్ సిటిజెన్ భవనంలో నిర్వహించిన సమావేశంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. భవనంలో లిఫ్ట్ ఏర్పాటు చేయడంతో పాటు పెయిటింగ్స్ వేయాలని కార్పొరేటర్‌ను కోరగా త్వరలో భవనంలో మౌలిక సదుపాయాలు కలిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, కూర్మారావు, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీరామచంద్ర, శివప్రసాద్, రవీందర్‌రెడ్డి, నరసరాజు, శివాజీ పాల్గొన్నారు.

పచ్చదనం కొలువు.. ఆహ్లాదానికి నెలవు

ఎల్‌బీనగర్ పరిధిలో ఆకట్టుకునే పార్కులు ● వీకెండ్‌లో సందర్శకుల తాకిడి

ఎల్‌బీనగర్: కాంక్రీట్ జంగిల్‌గా మారిన నగరవాసులకు వీకెండ్ వచ్చిందంటే చాలు శివారు ప్రాంతాలకు వెళ్లి సరదగా గడుపుతుంటారు. ప్రకృతి ఒడిలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సేద తీరుతుంటారు. నగరంలో ఎప్పుడు కాలుష్యంతో అతలాకుతులంగా ఉండే జనం శివారు ప్రాంతాలోని పార్కుల్లో కాస్త ప్రశాంతంగా గడుపుతుంటారు. శని, ఆదివారాల్లో ఎల్‌బీనగర్ సమీపంలోని హరిణ వనస్థలిపురం జింకల పార్కు, పక్కనే ఉన్న ఏకో టూరిజం పార్కు, వనస్థలిపురంలోని రాజీవ్‌గాంధీ ఆక్సిజన్ పార్కు, ఇంకో పక్క బీఎన్‌రెడ్డినగర్‌కు ఆనుకుని ఉన్న సంజీవని వనం పార్కుల్లో పర్యాటకుల సందడి నెలకొంటోంది.




వనస్థలిపురంలోని ఆటోనగర్‌లో మహావీర్ హరిణవనస్థలి పార్కు

షూటింగ్ స్పాట్‌గా..

ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్కులో అన్ని వసతులు ఏర్పాటు చేశారు. హరిణవనస్థలిపురంలోని జింకల పార్కులో వాకింగ్ ట్రాక్, సాయంత్ర వేళలో జింకలను చూసేందుకు జీప్ సవారీ చేస్తారు. జింకలతో పాటు నెమళ్లు తమ నాట్యంతో ఆకట్టుకుంటాయి. ఇక వనస్థలిపురంలోని రాజీవ్‌గాంధీ పార్కులో ఆక్సిజన్ మొక్కలను పెంచుతున్నారు. దీంతో పాటు ఫొటో షూట్‌లకు వేదికగా మారింది. వనస్థలిపురంలోని ఆటోనగర్‌లో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల కోసం చక్కటి ఏకో టూరిజం గెస్ట్‌హౌజ్‌లను నిర్మించారు. ఇందులో ప్లే జోన్, గార్డెన్‌వ్యూ కాటేజీలు నిర్మించారు. వీకేండ్ రోజుల్లో ఈ ప్రాంతమంతా పర్యాటకులతో కిక్కిరిసిపోతుంది. ఇందులో చక్కటి హోటల్‌ను కూడా ఏర్పాటు చేశారు.



సందడిగా సంజీవని వనం..

బీఎన్‌రెడ్డినగర్‌కు ఆనుకుని ఏర్పాటు చేసిన సంజీవని వనం పార్కును ఆటవీశాఖ అధికారులు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేశారు.ఇక్కడ సాయంత్రం వేళలో చిన్నారులు, కుటుంబ సభ్యులతో హాయిగా గడిపేందుకు అన్ని వసతులు ఏర్పాటు చేయడంతో నగరం నుంచి ఈ ప్రాంతానికి అధిక సంఖ్యలో వస్తుంటారు. ఇక శని, ఆదివారాలో పర్యాటకులతో సంజీవని వనం కిక్కిరిసిపోతుంది.



రాజీవ్‌గాంధీ ఆక్సిజన్ పార్కు..

వనస్థలిపురంలోని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీవ ఆక్సిజన్ పార్కులో తీరొక్క మొక్కలతో పార్కును తీర్చిదిద్దారు.ఇందులో 100కు పైగా ఆక్సిజన్ ఇచ్చే మొక్కలను పెంచారు. అంతే కాకుండా ఈ పార్కు షూటింగ్ స్పాట్‌లకు నిలయంగా మారింది. వెడ్డింగ్, ఇతర షూటింగ్‌లకు ఇక్కడ చేస్తుంటారు. ఉదయం వాకర్స్‌తో సాయంత్రం పచ్చదనంతో ఆహ్లాదం కోసం వందల సంఖ్యలో పార్కును సందర్శిస్తుంటారు.



రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు
టమాటా రూ.27, వంకాయ రూ.35, బెండ రూ.40, పచ్చిమిర్చి రూ.35, కాకరకాయ రూ.27, బీరకాయ రూ.38, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.15, క్యారెట్ రూ.40, దొండ రూ.40, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.21, గోకరకాయ రూ.28, దోసకాయ రూ.23, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.45, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.23, మునగ రూ.80, కందగడ్డ రూ.40, బీట్‌రూట్ రూ.25, కీర రూ.18, బీన్స్ రూ.40, క్యాప్సికమ్ రూ.50. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

వర్షాకాలంలో సెల్లార్ల తవ్వకాలకు అనుమతి లేదు

చాదర్‌ఘాట్: సెల్లార్ల తవ్వకాల్లో రక్షణ చర్యలు లేకుంటే బిల్డర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మలక్‌పేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారి ఏసీపీ గజానంద్ హెచ్చరించారు. సోమవారం ఆయన ఓల్డ్‌మలక్‌పేటలో పలు భవనాలను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. సెల్లార్ తవ్వకాలలో అనుమతి పొందిన ప్రకారం సెట్‌బ్యాక్‌లు ఉన్నాయో లేదా పరిశీలించాలని కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సెల్లార్ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలలో నీరు నిలిస్తే వెంటనే పనులను ఆపేయాలన్నారు. వర్షాకాలం ముగిసే వరకు కొత్త సెల్లార్ల తవ్వకాలకు అనుమతులు లేవన్నారు.

నిమజ్జన ఏర్పాట్లలో నిర్లక్ష్యం

అధికారులపై కార్పొరేటర్ల ఆగ్రహం


మాట్లాడుతున్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, ఆకుల శ్రీవాణి

చైతన్యపురి: సరూర్‌నగర్ చెరవు వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేయటంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఆరోపించారు. సోమవారం వారు సరూర్‌నగర్ మినీట్యాంక్‌బండ్‌ను సందర్శించి మాట్లాడారు. చెరువులో పూడిక తీయకపోవటంతో విగ్రహాలు నీటిలో మునగని పరిస్థితి ఉందన్నారు. ఆయా శాఖల అధికారులు నిమజ్జన ఏర్పాట్లల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రతి ఏడాది ఇదే పరిస్థితి ఉందని భక్తులకు సౌకర్యాలు కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గౌరెల్లిలో చైన్ స్నాచింగ్


వివరాలు తెలుసుకుంటున్న ఏసీపీ కృష్ణయ్య

నాగోలు: ద్విచక్ర వాహనంపై వచ్చిన దుండగులు వృద్ధురాలు మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కెళ్లిన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. గౌరెల్లి గ్రామానికి చెందిన వీరమ్మ (65) సోమవారం మధ్యాహ్నం ఆధార్ కార్డు అప్‌డేట్ కోసం గ్రామంలో ఉన్న మీసేవ కేంద్రానికి వెళ్తుండగా బొడ్రాయి దాటిన తర్వాత ఆమె వెనకాల పల్సర్ బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెల తాడును తెచ్చుకొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు.

బీసీ బిల్లుకు మద్దతు

మన్సూరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బీసీ బిల్లుకి జైభారత్ సామాజిక విప్లవ రణభేరీ మద్దతు తెలుపుతుందని సంస్థ కన్వీనర్ డా.ముప్పారం ప్రకాశం, కోకన్వీనర్ జీవన్‌జోయల్ తెలిపారు. సోమవారం ఎల్‌బీనగర్ సూర్యోదయనగర్‌కాలనీలోని రాష్ట్ర కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎంతో ప్రాధాన్యం ఉన్న బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదించడంలో జాప్యం ఏర్పడుతుండటంతో బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. బీసీల్లో అత్యధిక వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి కోరుతుందన్నారు. బీసీ బిల్లుపై ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన అది తీవ్రమైన సమస్యగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

విధుల్లో ఉన్న పోలీసులపై దాడి

ముగ్గురి రిమాండ్


రాపోలు రాకేశ్


గుండవెల్లి ప్రసాద్


వనం పవన్

హస్తినాపురం: విధుల్లో ఉన్న పోలీసులపై దాడి చేసిన పలువురిని రిమాండ్‌కు తరలించిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున చింతలకుంట దగ్గర టిఫిన్ సెంటర్ తెరిచి ఉంది. అదే సమయంలో విధి నిర్వహణలో ఉన్న బ్లూకోట్స్ సిబ్బంది కానిస్టేబుల్ ఆర్.లింగం హోంగార్డ్ ఎం.యాదయ్య అక్కడకి వెళ్లి టిఫిన్ సెంటర్‌ను మూసివేయాలని ఆదేశించారు. అదే సమయంలో అక్కడకు టిఫిన్ చేసేందుకు వచ్చిన ఇద్దరు వ్యక్తులు పోలీసుల తో వాగ్వాదానికి దిగి వారిపై దాడిచేశారు. బోడుప్పల్ ప్రాంతానికి చెందిన రాపోలు రాకేశ్(30), గుండవెల్లి ప్రసాద్ (32), టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు చింతలకుంట జహంగీర్‌నగర్‌కాలనీకి వనం పవన్(19)ను రిమాండ్‌కు తరలించామన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం


ఎల్‌ఓసీ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చైతన్యపురి: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరంలాంటిదని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. చైతన్యపురి డివిజన్ భవానినగర్ కాలనీకి చెందిన తిరుమల మైథిలీకి సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ. 2.5 లక్షల ఎల్‌ఓసీ పత్రాలను సోమవారం ఎమ్మెల్యే బాధితురాలి కుమారుడు హరీష్‌కు అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు అధునాతన వైద్య సేవలు పొందేందుకు సీఎం సహాయనిధి ఎందో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానంద్ రెడ్డి, పలం శ్రీనివాస్, ఫనీష్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేశ్‌బాబు


బాలాపూర్ గణనాథుడి సన్నిధిలో రేషన్ డీలర్లు

మహేశ్వరం: రేషన్ డీలర్లకు గౌరవ వేతనం రూ.5వేలు వెంటనే ప్రకటించాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేశ్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం బాలాపూర్ గణనాథుడికి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరిస్తానని హామీలు ఇచ్చి విస్మరించిందన్నారు. రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం రూ.5వేలు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టి.. ఇప్పటివరకు ఇవ్వకుండా కాలయాపన చేస్తోంన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి మామిడి లక్ష్మీనారాయణ, జాయింట్ సెక్రటరీ భానుచందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యాక్షుడు శశిధర్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

ఉండ్రాలయ్యా.. పూజలందుకోవయ్యా

వినాయక నవరాత్రులు ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆయా మండపాల్లో ప్రతిష్ఠించిన బొజ్జ గణపయ్యలను బస్తీ, కాలనీలవాసులు, ప్రజాప్రతినిధులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం ఆయా మండపాల వద్ద నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలతో ఆధ్యాత్మికత వెల్లివిరిస్తోంది.
–ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


మలక్‌పేట మార్కెట్‌లో వినాయక పూజలో వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, డైరెక్టర్ కృష్ణ


సాయినగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక పూజల్లో యూత్ సభ్యులు


వాసవి కాలనీలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, చంద్రశేఖర్‌గుప్తా


త్రివేణీనగర్ మండపంలోని పూజల్లో పాల్గొన్న లక్ష్మణ్ ఠాకూర్


మూసారంబాగ్‌లో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, బొక్క గోవర్ధన్ రెడ్డి పూజలు


నాగోలు బండ్లగూడలోని శ్రావణశ్రీ ఎంక్లేవ్‌లో..


చైతన్యపురి డివిజన్ భవానినగర్ కాలనీలో..


ప్రభాత్‌నగర్‌లో..


హస్తినాపురం తుల్జాభవానీ కాలనీలో..


హస్తినాపురం విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్ కాలనీలో కేవీఆర్ రెయిన్‌బో అపార్ట్‌మెంట్‌లో గణపతి కలశంను సత్తు వినయ్‌కుమార్‌రెడ్డి రూ. 25 వేలకు దక్కించుకున్నారు


జడ్జెస్‌కాలనీలో..


ఆటోనగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజలో పాల్గొన్న వనస్థలిపురం సీఐ మహేష్‌గౌడ్


శ్రీరామాహిల్స్‌కాలనీలోని స్నేహ హైట్స్ అపార్ట్‌మెంట్‌లో జరిగిన లడ్డూ వేలంలో ప్రవీణ్‌కుమార్ దంపతులు రూ.3,11,111లకు దక్కించుకున్నారు

నిమజ్జనం



నాగోలు: నాగోలు పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపయ్యను భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. గత ఐదు రోజులుగా ఎస్సైలు శివనాగ ప్రసాద్, రమేష్, దశరథ్, సిబ్బందితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగోలు పోలీస్ స్టేషన్ నుంచి నాగోలు చెరువు వద్ద ఏర్పాటు చేసిన కొలనులో నిమజ్జనం చేశారు.

నిమజ్జన శోభాయాత్ర ..భజనకు ప్రాధాన్యత

- కుర్మగూడ డివిజన్ మూడు గణేష్ మండపాల ప్రత్యేకత
- దశాబ్దాలుగా కొనసాగుతున్న వైనం


శోభాయాత్రలో కుర్మగూడ భజన బృందం (ఫైల్)

చంచల్‌గూడ: గణేష్ నిమజ్జనాలు, శోభాయాత్రలు అంటేనే డీజేలు, డ్యాన్సులతో కొనసాగనున్న నేటి కాలంలో కుర్మగూడ డివిజన్‌లోని పలు గణేష్ మండపాల వద్ద నేటికీ భజనలతో గణేష్ నిమజ్జన శోభాయాత్రలు నిర్వహిస్తున్నారు. ఈ డివిజన్‌లో బస్తీల వారీగా మూడు భజన బృందాలు ఉన్నాయి. కుర్మగూడ బస్తీవారి ఆంజనేయ బాల భక్త సమాజం, ఉప్పరిగూడ వారి శ్రీరామ భక్త సమాజం, మాదన్నపేట వారి శివాజీ నవయువక్ సంఘాలు కొనసాగుతున్నాయి. కుర్మగూడ బస్తీ ఆంజనేయ స్వామి దేవాలయం, ఉప్పరిగూడ బస్తీ హనుమాన్ దేవాలయం, మాదన్నపేట బస్తీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది.

అనంత చతుర్థి రోజే నిమజ్జనం...

డివిజన్‌లో ఇతర మండపాల వారు 5,7,9 రోజుల్లో గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తారు. అయితే.. ఈ మూడు మండపాల వారు అనంత చతుర్థి రోజు నిమజ్జనానికి గణపతి విగ్రహాలతో బయలుదేరుతారు. నిమజ్జనానికి గణనాథులకు స్వాగతం పలికేందుకు కుర్మగూడ, సైదాబాద్ మెయిన్ రోడ్డులో శ్రద్ధాబాద్ ఉత్సవ సమితి వారు ప్రధాన స్వాగత వేదిక ఏర్పాటు చేస్తారు. ఈ వేదిక ప్రధానంగా ఈ మూడు గణేష్ మండపాల భజన కార్యక్రమం కోసం ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తుంటారు. కుర్మగూడ, సైదాబాద్ మెయిన్ రోడ్డు మొత్తం ఈ మూడు భజన బృందాలతో కళకళలాడుతుంది. ఈ మూడు మండపాల వారు పురాతన భజన సంప్రదాయాన్ని పాటిస్తూ చిన్న పిల్లలు నుంచి వృద్ధుల వరకు భాగస్వాములవుతారు. ఈ మూడు భజన బృందాలు దశాబ్దాలుగా గణపతి విగ్రహాలను భజనలతో ఊరేగిస్తూ నిమజ్జనానికి తరలి వెళ్తుంటారు. భజన బృందంలోని వృద్ధులు తాము అనుభవించిన భక్తి భావాన్ని తరతరాలకు కొనసాగించాలని ఆకాంక్షిస్తుంటారు. ఆధునిక కాలంలోనూ ఈ ఆధ్యాత్మికత తరిగిపోకూడదని భావిస్తూ రాబోయే తరాలను ప్రోత్సహిస్తుంటారు. ఈ మూడు భజన బృందాలు కేవలం నిమజ్జన రోజునే కాకుండా సంవత్సరం పొడవు ప్రతి శనివారం వారి బస్తీలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయాల్లో భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.